క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్: చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆస్మాన్‌గఢ్ డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ఏపీఏయూ కాలనీ, గడ్డిఅన్నారం, వెంకటేశ్వర కాలేజ్, తిరుమల హిల్స్, వాణిజ్య విహార్, నలందా కాలేజ్, బిగ్ సీ, వాహెద్‌నగర్ జెండా పీటీ, ఓల్డ్ మస్తాన్ గటీ, వాహెద్‌నగర్ ఏటూజెడ్, అల్ఫాలా మజీద్, న్యూ వాహెద్‌నగర్, రెయిన్‌బజార్, శ్రీనగర్ కాలనీ, నెహ్రూనగర్, రామచంద్రా నగర్, మస్కతీ డైయిరీ ఫాం, వివేకానంద స్కూల్, దరాబ్ జంగ్ కాలనీ, కార్నర్ టీ పాయింట్, డాన్ స్కూల్, బీబీ క్యాన్సర్ హాస్పిటల్, రాజ్ దర్బార్, జియా కా హోటల్, ఇబ్రహీం ఫంక్షన్‌హాల్, మౌలీ కా మాస్క్, బాబు మియా గిర్నీ పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు..

శంకేశ్వరబజార్, సరస్వతీనగర్, కోదండరాం నగర్, సాహితీనగర్, సన్‌షైన్ కాలనీ, అక్బర్ టవర్, పూల్‌బాగ్, నల్గొండ క్రాస్ రోడ్, పెట్రోల్ బంక్ బ్యాక్‌సైడ్, కాలడేరా, ఫుట్‌బాల్ గ్రౌండ్, అగ్రికల్చర్ సూక్వా, షాహిన్ మజీద్, రాం మందిర్, బిలాల్ మజీద్, దుర్గా మాతా మందిర్, యూనిక్ స్కూల్, కాకా హోటల్ ఆపోజిట్ లైన్, అలీ హంజా మజీద్ పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు... రియాసత్ నగర్, పిసల్‌బండ క్రాస్‌రోడ్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



చెక్కు అందజేస్తున్న కార్పొరేటర్ శ్వేతామధుకర్‌రెడ్డి

సైదాబాద్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి సూచించారు. సింగరేణి కాలనీకి చెందిన నేనావత్ రోజాకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ. 1. 50 లక్షల చెక్కులను బుధవారం ఆమె అందజేసి మాట్లాడారు. సంక్షేమ పథకాల విషయంలో దళారులను ఆశ్రయించవద్దని, అధికారులు ప్రజాప్రతినిధులను నేరుగా కలిసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నిరంజన్, జంగం మధుకర్‌రెడ్డి, ఈశ్వర్ పాల్గొన్నారు.

క్రీడోత్సవాలు ప్రారంభం



వనస్థలిపురం: వనస్థలిపురంలోని నారాయణ పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహించనున్న క్రీడోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. పాఠశాల జీఎం గోపాల్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో క్రీడోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, క్యారమ్స్, చెస్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం హేమంత్, ప్రిన్సిపాల్ భవానీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలుడిపై లైంగిక దాడి కేసులో వ్యక్తికి 21 ఏళ్ల జైలుశిక్ష



సైదాబాద్: బాలుడిపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తికి 21 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 20వేల జరిమానా విధించారు. సైదాబాద్ పోలీసుల వివరాల ప్రకారం...సైదాబాద్ సపోటాబాగ్‌లో నివసించే మహమ్మద్ అబ్దుల్ ముజీద్ (25) ఓ మదర్సాలో టీచర్‌గా పని చేసేవాడు. 2023లో అక్కడి బాలుడిపై లైంగికంగా దాడి చేసాడు. బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు సైదాబాద్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేసారు. విచారణ పూర్తి చేసిన 12వ అడిషనల్ సెషన్స్ కోర్టు బుధవారం మహమ్మద్ అబ్దుల్ ముజీద్‌ను దోషిగా నిర్ధారించి జైలుశిక్ష, బాధిత బాలుడికి నష్ట పరిహారంగా రూ. 2లక్షలు చెల్లించాలని న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

కార్మికులకు అన్యాయం జరిగితే సహించబోం

నాగోలు: కార్మికులకు అన్యాయం జరిగితే సహించబోమని తెలంగాణ ఎంప్లాయిస్ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్‌వన్ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయి రెడ్డి ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హెల్త్ సెంటర్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల్లో కోత విధిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత ఏజెన్సీ కార్మికుల పొట్ట కొడుతోందని ఇది పద్ధతి కాదన్నారు. కార్మికులపై అక్రమాలు చేస్తున్న ఏజెన్సీని వెంటనే రద్దు చేసి కొత్త సంస్థకు బాధ్యతలు అప్పగించాలన్నారు.

మంచు కురిసే వేళ..

ఎల్‌బీనగర్ పరిధిలోని నాగోలు పరిసర ప్రాంతాల్లో బుధవారం ఉదయం మంచు దుప్పటి కప్పేసింది. తెల్లవారుజాము నుంచే పొగమంచు విపరీతంగా కురిసింది. వాహనదారులు, పాదచారులు పొగమంచులో వెళ్తూ సంబరపడ్డారు. నగర శివారు ప్రాంతం బండ్లగూడ, తట్టిఅన్నారం పరిసర ప్రాంతంలో కురిసిన మంచుతో అక్కడి అందాలు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకున్నాయి. – నాగోలు





నిర్లక్ష్యమేలా..

భవానినగర్ మహిళా మండలి పక్కన ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద



దిల్‌సుఖ్‌నగర్ సిటి బస్‌డిపో సమీపంలో డంపింగ్ యార్డులా ట్రాన్స్‌ఫార్మర్ పరిసరాలు



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ మట్టి కుప్పలు, భవన నిర్మాణ వ్యర్థాలు పారబోయడంతో ప్రమాదకరంగా మారాయి. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఎలాంటి రక్షణ కంచె లేకపోవడంతో ఇష్టానుసారంగా పారబోస్తున్నారు. చైతన్యపురి డివిజన్ భవానినగర్, వికాస్‌నగర్, సాయినగర్, ప్రభాత్‌నగర్ ప్రాంతాల్లో కొందరు ఇష్టానుసారంగా నిర్లక్ష్యంగా ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ వ్యర్థాలు డంప్ చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా పేరుకుపోయిన వ్యర్థాలను తరలించకపోవడంతో ఆయా ప్రాంతాలవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. – చైతన్యపురి

పార్టీకి కార్యకర్తలే కీలకం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమీన్ పటేల్

మలక్‌పేట: పార్టీకి కార్యకర్తలే కీలకమని, పార్టీ కోసం పని చేసేవారికి గుర్తింపు ఉంటుందని ఏఐసీసీ అబ్జర్వర్, ఎమ్మెల్యే అమీన్ అమీర్ అలీ పటేల్ అన్నారు. టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి, మలక్‌పేట ఇన్‌చార్జి చేకోలేకర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 'సంఘటన్ శ్రీజన్ అభియాన్' పేరుతో మూసారంబాగ్ డివిజన్ కార్యకర్తల సమావేశం బుధవారం సలీంనగర్ రజక సంఘం భవనంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రేటర్ హైదరాబాద్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో పార్టీ విజయానికి సమష్టిగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో చేకోలేకర్ లక్ష్మీ, శ్రీనివాస్‌గౌడ్, చంద్రశేఖర్, సంఘిరెడ్డి, కిషన్‌సింగ్, శ్రీనివాస్‌రావు, ప్రత్యూష పాల్గొన్నారు.

బస్సు సేవలు పునఃప్రారంభం



బస్సు ప్రారంభిస్తున్న సమంత, చిలుక ఉపేందర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ పరిధి మీదుగా వెళ్లే ఆర్టీసీ బస్సుల సేవలను కరోనా తర్వాత నిలిపివేశారు. ఐదేళ్ల తర్వాత బుధవారం బస్సుల సేవలు పునః ప్రారంభం కావడంతో డివిజన్ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. దిలుసుఖ్‌నగర్ డిపో మేనేజర్ డీఎం సమంత, కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, కాలనీవాసులతో కలిసి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఐదేళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకెళ్లగా బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో తలాటి రమేష్ నేత, సురేంద్ర కుమార్, జ్ఞానేశ్వర్ యాదవ్, సైదులు, శేఖర్ ముదిరాజ్, బొడ్డుపల్లి మహేందర్, మహమ్మద్, లింగా స్వామి గౌడ్, జగిని రమేష్, యాదవ రెడ్డి, జెల్లా జగన్నాథం, శ్రీధర్, హరి, శ్రవణ్, సంతోష్, శశి యాదవ్ పాల్గొన్నారు.

ఆ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి



మలక్‌పేట: కార్పొరేట్ విద్యా సంస్థల ఆగడాలు అరికట్టాలని, ఫీజుల కోసం విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్నారని కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు కోసం విద్యార్థినిని వేధింపులకు గురి చేసిన విషయమై బుధవారం ఆయన మలక్‌పేట పోలీసులను కలిసిన అనంతరం మాట్లాడారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ కాలేజీ నిర్వాహకులు ఫీజు కోసం కాలేజ్‌లోనికి రానివ్వకుండా విద్యార్థినిని ఇంటికి పంపారని, విద్యార్థిని తండ్రి రమణాచారితో కలిసి ఇంటర్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఫీజుల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులను ఇబ్బందులు పెట్టే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, హజారి శ్రీనివాస్‌రావు, యోగేష్‌యాదవ్ పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా కాలనీల అభివృద్ధి



వనస్థలిపురం: ప్రణాళికాబద్ధంగా కాలనీలను అభివృద్ధి చేస్తున్నట్లు వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని న్యూ వెంకటరమణ కాలనీలో రూ. 41 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాను, రమేష్‌రెడ్డి, నర్సిరెడ్డి, ఇంద్రారెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, అంజయ్య, రాజప్ప, జగదీష్‌రెడ్డి, హరీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్కుల్లో పిచ్చిమొక్కలు



వనస్థలిపురంలోని ప్లే గ్రౌండ్‌లో పెరిగిన పిచ్చిమొక్కలు

హస్తినాపురం: హస్తినాపురం, వనస్థలిపురం, చంపాపేట, లింగోజిగూడ డివిజన్ల పరిధిలోని పార్కులలో పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సుందరంగా పరిశుభ్రంగా కనిపించాల్సిన పార్కులు పిచ్చిమొక్కలతో నిండి కళావిహీనంగా కనిపిస్తున్నాయని ఆయా ప్రాంతాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు వేలాది మంది వాకింగ్, వ్యాయామం, యోగాకోసం ఈ పార్కులకు వస్తుంటారు. పిచ్చిమొక్కలు పెరగడం కారణంగా దోమలు, పురుగులు ఇళ్లల్లోకి వస్తున్నాయని ఉన్నతాధికారుల స్పందించి పార్కుల్లో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించాలని కోరుతున్నారు.

పుస్తకాల పంపిణీ



పాఠ్య పుస్తకాలను అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

నాగోలు: లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ గ్రేటర్ ఆధ్వర్యంలో బుధవారం నాగోలు, వనస్థలిపురంలోని నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లింగయ్య పూస మాట్లాడుతూ.. విద్యా, ఆరోగ్య, నిరుపేదలకు అవసరాలు, చదువు పరీక్షల పట్ల అవగాహన కార్యక్రమాలను లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ గ్రేటర్ నిర్వహిస్తుందన్నారు. వనస్థలిపురంలోని ఏరియా ఆసుపత్రిలో నిరుపేద విద్యార్థి ఎం. హర్షవర్ధన్ బీ.కామ్ చదువుతుండగా అతడికి రూ. 5 వేల విలువైన పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిరెడ్డి, రవీందర్‌రావు, వెంకట్ రెడ్డి దుబ్బాక, రాంచందర్, పున్న శ్రీశైలం, విజయందర్ రెడ్డి పాల్గొన్నారు.

వంద శాతం ఆస్తిపన్ను వసూలు చేయాలి

చాదర్‌ఘాట్: మలక్‌పేట సర్కిల్–6 పరిధిలో వంద శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని డిప్యూటీ కమిషనర్ అలీ అన్నారు. బుధవారం ఆయన ఓల్డ్‌మలక్‌పేట, అజంపురా డివిజన్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 2025–2026 ఆర్థిక సంవత్సరానికి రూ.80 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ.52 కోట్లు వసూలైందన్నారు. పన్ను వసూలుపై నిరంతరం సమీక్ష సమావేశం ఉంటుందని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

సదర్ ఉత్సవాల విధి విధానాలు రూపొందించాలి

సైదాబాద్: సదర్ ఉత్సవాలకు ప్రభుత్వం విధి విధానాలను రూపొందించాలని రాష్ట్ర సదర్ ఉత్సవ సమితి అధ్యక్షుడు మైల్‌కోల్ మహేందర్ యాదవ్ కోరారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అఖిల భారత యాదవ మహాసభ వినతి మేరకు గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం సదర ఉత్సవాలను రాష్ట్ర అధికార పండగగా గుర్తించిందన్నారు. అయితే ఈ సంవత్సరం మరో వారం రోజుల్లో ఉత్సవాలు ఉన్నా ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవటం సరికాదన్నారు. సదర్ ఉత్సవాలను అధికార పండగగా ప్రకటించిన ప్రభుత్వం ఉత్సవాలు ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బీసీ నాయకుల ఇళ్ల వద్ద నిఘా

చాదర్‌ఘాట్: చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బీసీ నాయకుల వద్ద పోలీసులు నిఘా ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా బంద్ తలపెట్టిన నేపథ్యంలో వివిధ పార్టీలు మద్దతు తెలపటంతో ఆ పార్టీకి సంబంధించిన బీసీ నాయకుల ఇళ్ల వద్ద పోలీసులు నిఘా ఉంచారు. అవసరమైతే స్టేషన్‌కు పిలిపించి బైండోవర్ చేయించుకొంటున్నారు. ఈ క్రమంలో బీసీ నాయకులు తమ తమ ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకొని వేరే ప్రాంతాలకు వెళ్తున్నట్లు సమాచారం. బంద్‌లో పాల్గొనకపోయినా పోలీసులు తమ ఇళ్ల చుట్టూ తిరగడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.


సమస్యల పరిష్కారానికి వినతి



డీసీకి వినతిపత్రం ఇస్తున్న సంపత్

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ నియోజకవర్గం పహడీనగర్, అల్లాయ్‌నగర్ ప్రాంతాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలని బీఎస్పీ ఎల్‌బీనగర్ నియోజకవర్గం పార్టీ అధ్యక్షుడు వేముగంటి సంపత్ హయత్‌నగర్ డీసీకి వినతిపత్రం అందజేశారు. గత 25 సంవత్సరాల క్రితం వేసిన డ్రైనేజీ పైపులు పాడైపోవడంతో డ్రైనేజీ పైపులు లీకై పోతున్నాయని వాటి స్థానంలో కొత్తపైపులు వేయాలని వినతిలో కోరారు.

సీపీఆర్‌పై అవగాహన



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

వనస్థలిపురం: సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని మహేశ్వరం మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డా.బి.నాగేందర్ అన్నారు. సీపీఆర్ అవగాహన వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా.నాగేందర్ మాట్లాడుతూ.. హార్ట్ ఎటాక్ సమయంలో సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాజ్‌కుమార్, డా.సాధన, డా.అనిల్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి పాల్గొన్నారు.

డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణకు చర్యలు



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: కాలనీలోని డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణకు చర్యలు చేపట్టనున్నట్లు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. హయత్‌నగర్ పరిధిలోని ఆర్టీసీకాలనీ ఫేజ్–2 కాలనీవాసుల వినతి మేరకు బుధవారం ఆయన కాలనీలో పర్యటించగా వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నూతన డ్రైనేజీ పనులు, సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా



మాట్లాడుతున్న మధుయాష్కి గౌడ్

మన్సూరాబాద్: సింధూర్ ఎన్‌క్లేవ్ హైరెంజ్ అపార్ట్‌మెంట్ వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ అన్నారు. కాలనీలోని యువేరా అపార్ట్‌మెంట్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. జాతీయ రహదారి నుంచి కాలనీకి నేరుగా అనుసంధానం విషయమై ఉన్నతాధికారులతో చర్చిస్తానని సర్వీస్ రోడ్డులో ప్రైవేటు వాహనాల పార్కింగ్ చేయకుండా ట్రాఫిక్ పోలీసుల మట్లాడుతానన్నారు. కాలనీలోని డ్రైనేజీ కలిపే విషయంలో కోర్టు స్టే విధించిందని, స్టేను వెకెట్ చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎల్‌బీనగర్‌లో రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఈ సమావేశంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ నవీన్‌రెడ్డి, నాయకులు భీమిడి రామకృష్ణారెడ్డి, అపార్ట్‌మెంట్‌వాసులు నర్సిరెడ్డి, రాజేందర్ రెడ్డి, జానకీరామ్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీ సంఘాల రాష్ట్ర బంద్‌కు సీపీఎం మద్దతు



మాట్లాడుతున్న నర్సిరెడ్డి

ఎల్‌బీనగర్: బీసీ సంఘాల పిలుపు మేరకు ఈ నెల 18 రాష్ట్ర బంద్‌కు సీపీఎం మద్దతు ప్రకటించింది. హయత్‌నగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు కీసరి నర్సిరెడ్డి మాట్లాడారు. బీసీ సంఘాలు కోరుతున్న 42 శాతం రిజర్వేషన్ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపినా గవర్నర్ వద్దే ఆగిపోయిందన్నారు. బీజేపీ మాటల్లో తేనెలు పలికించినా చేతల్లో విషం నింపుతుందని దానికి ప్రత్యక్ష ఉదాహరణ బీసీ రిజర్వేషన్ బిల్లు అన్నారు. బీసీల పట్ల ప్రేమ చూపిస్తున్నట్లు నటిస్తున్న బీజేపీ ప్రభుత్వం బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో వెంకన్న, వీరయ్య, నరహరి, సత్యనారాయణ, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

నాగోలు: బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఎల్‌బీనగర్ శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద బాబూ జగ్జీవన్‌రామ్, అంబేడ్కర్ విగ్రహాల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..రాష్ట్రంలోని బీసీ జనాభా ప్రతిపాదికన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి గవర్నర్‌కు పంపినప్పటికీ, గవర్నర్ ఆమోదం తెలపకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు ఇచ్చిన స్టేను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసనలో చుక్కయ్య, ఉడతల మల్లేష్ గౌడ్, గోరుగంటి కృష్ణ, డి. నిరంజన్, పగిళ్ల జోజీ, గడసందుల రాము పాల్గొన్నారు.

రూ.50.50 లక్షలతో మౌలిక వసతులు



శ్మశానవాటికను ప్రారంభిస్తున్న నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: ఆటోనగర్‌లోని అసంపూర్తిగా ఉన్న శ్మశాన వాటికలో రూ.50.50 లక్షలతో అన్ని వసతులు కల్పించామని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. ఆటోనగర్‌లోని శ్మశానవాటికను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. దహన సంస్కారాలకు ప్రజలపై భారం పడకుండా కాటికకాపరులు రూ.18 వేల నుంచి రూ.20 వేలు మాత్రమే తీసుకోవాలన్నారు. ఈ హిందూ శ్మశానవాటికను అన్ని కులాల వారు ఉపయోగించుకోవాలని సూచించారు.

20న సదర్ సమ్మేళనం

మన్సూరాబాద్: ఈ నెల 20న మన్సూరాబాద్‌లోని చౌరస్తా వద్ద సదర్ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ హైదారబాద్ మాజీ ఉపాధ్యక్షుడు పోచబోయిన గణేష్ యాదవ్ తెలిపారు. సదర్ సమ్మేళణం ఏర్పాట్లపై యాదవ మహాసభ రాష్ట్ర నాయకురాలు పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్ నివాసంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొల్లు యాదయ్యయాదవ్, కె.జగదీష్‌యాదవ్, మల్లేల శ్రీనివాస్‌యాదవ్, పోచబోయిన శ్రీకాంత్ యాదవ్, కేశబోయిన రవియాదవ్, ఖరాడి చిట్టి యాదవ్, రాఘవేందర్‌యాదవ్, నాగేష్‌యాదవ్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురంలోని రైతుబజారులలో కూరగాయల ధరలు.. టమాట రూ.23, వంకాయ 35, బెండ 35, పచ్చిమిర్చి 35, కాకర 32, బీర 35, క్యాబేజి 23, ఫ్రెంచి బీన్స్ 45, క్యారెట్ 48, దొండ 18–23, చిక్కుడు 75, గోకర 45, బీట్‌రూట్ 45, క్యాప్సికం 60, ఆలు 23, దోస 18, సొర 15, పొట్ల 18, ఉల్లిగడ్డ 20, చామగడ్డ 23. ఈ ధరలు గురువారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.